JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్థుల ప్రపంచం


జూలై 2024

వ్యక్తిగతంగా ఒక వ్యక్తిని పురమాయించి,
లేపి, సువార్త సందేశమును ప్రకటించుటకు ప్రేరేపించుచే,
దేవుని మీద గల **తీరని...**"

# దాహం!



# ప్రధాన ద్వారము




**నాకు మిక్కిలి ప్రియమైన యవ్వన కుమారుడా(ర్తె),**
యేసు క్రీస్తు మధురమైన నామములో నా యొక్క ప్రియమైన శుభములు! యవ్వనస్థులైన మిమ్మల్ని దేవుడు ఒక పెద్ద ఉద్దేశముతో సృజించి, తయారుచేసి, బలపరచి, రూపొందించుచున్నారు అన్నటువంటిదానిలో సందేహమే లేదు. ప్రతి నెల ఒక క్రొత్త సవాళ్లులచేత మీరు దాటుకొని వెళ్ళుటను గ్రహించుచున్నాను. ఆ యొక్క అన్ని సవాళ్ళను అధిగమించి ఇంకా ఎత్తుకు ఎదిగే ఒక సమూహము కలదు. అదే సమయమునందు ఆ సవాళ్ళను ఎదుర్కొని ఓడిపోయి సొమ్మసిల్లిపోయే ఒక సమూహము కలదు. మీరు అధిగమించే యవ్వనస్థులు మాత్రమే కాదు సాధించే యవ్వనస్థులు అన్నదానిని గ్రహించుకొనవలెను. ఏలియావలె, ప్రభువే దేవుడు అని నిరూపించేవారు అన్నటువంటిదానిని మీరు విశ్వసించవలెను. ఎన్ని సార్లు సాతాను మిమ్మల్ని శోధించి, పడద్రోసి, నశింపజేయవలననుకొంటే కూడ మిమ్మల్ని కాపాడి పరామర్శించుటకు యేసు ఉన్నారు అన్నదానిని మరచిపోకండి.

నేడు ప్రపంచములోగల అనేక యవ్వనస్థులకు చాలా ఆశలు, దాహము కలదు, దానిని వెదకి వెళ్లి జీవితములో పలు సమస్యలను ఎదుర్కొనుచున్నారు. కాని దేవుని పిల్లలైనటువంటి మీ యొక్క దాహము, ఆశ దేవుని మీద, ఆయన యొక్క చిత్తమును చేయుటలో ఉండినట్లయితే, మహోన్నతమును చూడగలము.

ఇంగ్లాండు దేశమునకు చెందిన యవ్వనస్థుడు విలియం కేరీ, ఒక సాధారణ చెప్పులు కుట్టే పని చేసినవాడు. కాని ఇండియాకు సువార్తను మోసుకొని వెళ్లుటే అతనియొక్క తీరని దాహముగా ఉండినది. తాను ఉద్యోగము చేసే స్థలములోను ఇండియా చిత్రపటమును విప్పారబెట్టుకొని ప్రార్థిస్తూనే ఉండేవారు. సువార్తను ప్రకటించుకొనుటకు తననే అప్పగించుకొని, పలు ఇక్కట్లు, నష్టముల మధ్యలో ఇండియా దేశమునకు సువార్తను మాత్రమే కాదు, పరిశుద్ధగ్రంథమును Bengali, Oriya, Marathi, Hindi, Assamese మరియు Sanskrit వంటి భాషలలో తర్జుమా చేశారు. ఇంకా 29 భాషలలో గ్రంథములో కొన్ని భాగములను మాత్రమే తర్జుమాచేశారు. ఇలా దేవునికొరకు పెద్ద విషయములను చేయుటకు సాధించుటకు కారణం, దేవుని మీద అతను కలిగియున్న తీరని దాహం.

**“దేవుని వద్ద గొప్ప విషయములను ఎదురుచూడు; దేవుని కొరకు గొప్ప విషయములను చేయి”**

అనబడేదే అతనియొక్క తారక మంత్రముగా ఉండినది.

**దేవుని మీద దాహముతో; దేవుని కొరకు తమనే అప్పగించుకొన్నవారు అనేకులు.**

**ఆ జాబితాలో నీవు కూడ ఒక దాహము కలిగిన యుద్ధ సేవకునిగా ఇంకా, లేచి ఉజ్జీవముకొరకు పోరాడు!**

**దేవుడు ఉపయోగించుటకు వెదికే తరువాతి విలియం కేరిగా ఉండవచ్చునే!**

**ప్రార్థించి పనిచేయి!**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి. లాజరస్

# అడుగు జాడ కనుగొను!



యవ్వన సాధకులకు నా యొక్క ప్రియమైన శుభములు. జీవిత ప్రయాణము అనునది ఎంతో ఆసక్తికరమైనది. కొద్ది రోజులు మనము తలంచుకొనినది నడచును, కొద్ది రోజులు ఏమార్పులతో ముగియును. కాని మనము ప్రపంచములో జీవించు ప్రతిఒక్క నిమిషము మనకొరకే పరుగెత్తుచున్నది అన్నదానిని గుర్తుంచుకొనండి. ఆసక్తికరమైన జీవితములో వచ్చు ఆటంకములు తెగింపుతో ఎదుర్కొనేవారే సాధకులు. నేడు మనకు మాదిరిగా ఉండే సాధకులయొక్క జీవితము మీ ముందు.

ఢిల్లీకి చెందిన గౌరవ్ చోప్రా అనబడే వ్యక్తి ప్రసిద్ధిగాంచిన చెప్పుల బ్రాండుగా బాటా, హుష్ పప్పీస్, ప్యూమా, బెన్ నెటన్ వంటి సంస్థలతో కలిసి పాదరక్షలు రూపొందించేవారుగా పనిచేయుచు వచ్చారు. వినియోగదారులు తరచుగా పాదరక్షల రూపమును (FLIP-FLOPS) కోరినదానిని తెలుసుకొని ఈయన, వాటిని తయారు చేయుటలో ఎక్కువ శ్రద్ధ కలిగారు. కానీ ఈ పాదరక్షల బ్రాండులు క్రొత్త రకమైన రూపమును రూపొందించుటలో ఎక్కువ సమయము వెచ్చించలేదు అన్నదానిని ఎరిగిన గౌరవ్, నూకర్‌వేర్ బ్రాండు నిపుణులు చేసిన కకలియా, విక్రమ్ అయ్యర్ మరియు అప్రజిత్ కతురియా వంటివారితో కలిసి, 2018 నవంబరులో బ్రాండ్ FLIP-FLOP కొరకైన అవసరతలను పూర్తి చేయుటకు SOLE THREADS అనబడే సంస్థను ప్రారంభించారు.

ఇండియాలో FLIP-FLOPS ప్రాముఖ్యత చెందినదిగా ఉండినను, అటువంటి ప్రసిద్ధి చెందిన పాదరక్షల కొరకు రూపొందించబడిన మార్కెట్టులో తన కొరకు ఒక నిరంతర స్థానమును స్థాపించదలచారు. యవ్వనస్థులను కేంద్రీకరించుకొని క్రొత్త క్రొత్త డిజైనులను రూపొందించవలెను అన్నదే ఈ యొక్క బ్రాండు ఉద్దేశముగా ఉండినది.

తక్కువ పెట్టుబడితో చిన్నదిగా ప్రారంభించబడిన ఈ సంస్థ, డిసెంబరు 2019 లో ముఖ్యమైన ఈ-కామర్స్ రంగములో ప్రారంభించబడి అతిపెద్ద స్వాగతమును వినియోగదారులవద్ద పొందుకొనినది.

SOLETHREADS పరిచయము చేయబడిన నాలుగు నెలలోనే అమెజానులో రూ.50 లక్షలు GMVలు దాటినది, ఇంకా ఎదుగుతున్న బ్రాండుగా ఈ-కామర్స్ రంగములో ఆమోదించబడినది. "మొత్తముగా, పరిచయము చేయబడిన ఏడు నెలలోనే రూ.1 కోటి సంపాదనను ఆర్జించినది.

SOLETHREADS ఇండియాలో మాత్రమే తయారుచేయబడే. ఏదో ఒక పాదరక్ష రకముగా తయారుచేయకుండ ప్రతి ఒక్కటిని చక్కగా గ్రాఫిక్ డిజైన్, పివిసి స్ట్రాప్ (GRAPHIC DESIGN, PVC STRAP) వంటి పలు మాధ్యమాలను ఉపయోగించి తయారుచేయుచున్నది. ప్రస్తుతం SOLETHREADS, AMAZON, FLIPKART మరియు MYNTRA ఈ-కామర్స్ మాధ్యమాలలో కలసి మరియు వాటి సొంత మాధ్యమాలలోను అమ్మకము చేయుచున్నది.

గౌరవ్ జీవిత ప్రయాణమును చదువుచున్నప్పుడు సులభముగా సాధించినదానివలె అనిపించవచ్చును. కాని ఒక క్రొత్త బ్రాండు తయారుచేసినను అది ప్రజలను ఆకర్షించవలెనంటే ఎక్కువ శ్రమ మానసిక ధృఢత్వము అవసరము; అలా ఉంటేనే సాధించగలము. తక్కువ కాలములో స్నేహితులుగా కలుసుకొని తమ యొక్క కఠిన శ్రమద్వారాను, సామర్థ్యముచేతను, సరైన సమయములో వినియోగదారులయొక్క అవసరతలను చక్కగా అర్థం చేసుకొని క్రొత్త మార్గములో పనిచేసినందువలన నేడు సాధకుని మాదిరియున్నారు.




# కంప్యూటర్లో తీరాన్ని కనుగొన్నారు...

సహో. గాడ్విన్

క్రైస్తవ కుటుంబములో జన్మించి, ఆత్మీయ జీవితములో పెంచబడి, చదువులో కొంచెం కూడ ప్రమేయం లేకున్నను, కంప్యూటర్లో ఎక్కువ ఆసక్తి ఉండినందువలన, దానినే అతని ఊపిరిగా తలంచుకొని పనిచేసి, నేడు ఒక పెద్ద పారిశ్రామిక వేతగా ఉండే సహోదరుడు గాడ్విన్ గారు గడచి వచ్చిన మార్గములను గూర్చి అతని వద్ద అడిగి తెలుసుకుందాము?

**గాడ్విన్ నేడు కసిగల పారిశ్రామికవేతగా చూస్తున్నాము. పాఠశాలలో చదివేటప్పుడే బాగా చదివేవారా? లేదా ఇది కాలక్రమేనా కలిగినదా?**

నేను నా చిన్నప్పటినుంచే మిక్కిలి మోసకరముగా చదువుచూ వచ్చాను. 6వ తరగవతి నుంచి 12వ తరగతి వరకు వరుసగా ఓటమిని చవిచూశాను. Annual Examలో మాత్రమే ఎలాగో పాస్ అయ్యేవాడిని. అందులోను 7వ తరగతిలో fail అని వస్తే ఎలాగ, మరలా ఎలా pass అని మారినది అని నేటి వరకు నాకు తెలియలేదు. ఎలాగో pass అయి అద్భుతముగా ప్రతిఒక్క తరగతిలో ప్రభువు నన్ను నడిపించారు. చదువు మాత్రమే నాకు సరిగా రాలేదు. కాని computerలో ఏదైన సాధించవలెనన్నటువంటి ఆశ ఎక్కువగా ఉండినది. అందువలన ఎల్లప్పుడు కంప్యూటరులోనే ఎక్కువ సమయమును వెచ్చిస్తూ ఉండేవాడిని. ఇందువలన 10వ తరగతి చదువుచున్నప్పుడే కంప్యూటరును నాకు ఇవ్వకుండా, ఇంటిలో దాచిపెట్టి ఉంచారు. ఇందువలన నేను పరీక్ష ఎప్పుడు ముగియునో, ఆ రోజే ఒక క్రొత్త కంప్యూటరును కొనవలెనుఅని ధృడనిశ్చయముతో. చదువు నాకు మిక్కిలి కష్టముగానే ఉంటూ వచ్చినది.



**చదువులో ఎదుర్కొనిన సవాళ్లను కొంచెం చెప్పగలరా?**

చిన్ననాటినుంచే, గణితము మరియు సామాన్య శాస్త్ర పాఠములు నాకు కష్టముగానే ఉండేది. ఎంత చదివినను ట్యూషన్ వెళ్లినను విజయము అనునది అందని ద్రాక్షగానే ఉండేది. ఆ సమయములలో, 'దేవునిని పట్టుకొను' అని అమ్మా మాటిమాటి చెప్పినమాటలు నాకు ఆదరణను కలిగించింది. **"నన్ను బలపరచువానియందే నేను సమస్తము చేయగలను" (ఫిలిప్పీ 4:13)** అనే వాక్యమును నేను ధృఢముగా పట్టుకొన్నాను.



**సరే... కష్టమైన విద్యాబాటను అమ్మగారియొక్క సలహాతో ప్రభువు తోడుతో ఎలా దాటారు?**

10వ తరగతి సాదారణ పరీక్షలు అయినందువలన ఉదయము 6 గంటలకు ట్యూషన్ ప్రారంభించిన రాత్రి 10 గంటలవరకు ఉండును. ఎప్పుడు నేను engaged గానే ఉండేవాడిని. రాత్రి 10 గంటలకు నేను ఇంటికి వచ్చేవాడిని. ఇది తప్ప చదువులో మిక్కిలి వెనుకబడినవారికి పాఠశాలలో study లీవు లేదు. ప్రతిరోజు ఉదయమునుండి సాయంత్రం వరకు మాకు ప్రత్యేక తరగతులు జరుగును. పాఠశాలలో అంతా చదివి ముగించాను. 'అన్ని బాగా చదివేశాము' అని సాధారణ పరీక్షను వ్రాయుటకు వెళ్లి ప్రశ్నపత్రమును చూచినప్పుడు, నేను చదివినది ఏది నాకు జ్ఞాపకమునకు రాలేదు. అన్ని మరచిపోయియున్నాను. ఎలాగో ఒక విధంగా పరీక్ష వ్రాసేసి జాలీగా ఉన్నాను. పలితాలు వచ్చే ముందు రోజు రాత్రే నేను "యేసయ్యా నన్ను కాపాడండి, fail అయినట్లయితే నేను ఏమి చేసేది"? అన్నటువంటి భయము కలిగినది. పరీక్ష ఫలితములు విడుదలయి ఒక విధముగా విజయమును పొందుకొన్నాను. ప్రభువు నన్ను అద్భుతవిధముగా 10వ తరగతిని ముగించుటకు కృపను దయచేశారు. మార్కులు తక్కువగా ఉండినను నాలో ఒక సంతోషము ఉండినది.

**అద్భుతము...! సరే, ఒక విధముగా 10వ తరగతి ముగించారు... 12వ తరగతి ఎలా చదివారు?**

10వ తరగతిలో ఎలా ట్యూషనుకు వెళ్లి చదివానో, అదే విధముగా 12వ తరగతిలోను చదివాను. పరీక్షవ్రాసి ముగించి, వేసవి సెలవులు సంతోషముగా గడిపాను. పరీక్ష ఫలితములు విడుదలయ్యే ముందు రోజు రాత్రి నేను నిద్రపోనే లేదు. ఉత్తీర్ణత సాధిస్తామా లేదా? ఎన్ని మార్కులు దొరుకును అని ఆలోచించి ఆలోచించి నా వల్ల నిద్రపోవుటకే కుదరలేదు. ఫలితములు వచ్చే ఆ రోజు సరిగ్గా అంతర్జాలము దొరకనందువలన నా వల్ల ఫలితములు చూచుటకు కుదరలేదు. మా యొక్క ప్రధానోపాధ్యాయులు కుమారుడు నాతో చదివినందువలన వాడు నా యొక్క ఫలితములను చూసేసి మా ఇంటికి ఫోన్ చేశాడు. నా అమ్మగారు ఫోన్ తీసి మాట్లాడునప్పుడు, Praise Jesus అని చెప్పారు. అప్పుడే నాకు ప్రాణము వచ్చినది. Okay నేను జయించాను అనే ఒక సంతోషము కలిగినది. 12వ తరగతి విజయమును పొందుకొనుటకు ఒక విధముగా కళాశాలలోను చేరాను. నేను కంప్యూటరులో ఎక్కువ ఆసక్తి కలిగియున్నందువలన కళాశాలలో B.E.Computer Engineering తీసుకొని





చదివాను. కళాశాలలో ప్రభువు నన్ను పలు మార్పులలో నడిపించుకొని వెళ్లారు.

**సూపర్... కళాశాలలో చదువుచున్నప్పుడే జరిగిన మార్పులు ఏమి?**

కళాశాల 3వ సంవత్సరము చదువుచున్నప్పుడే సెలవులకొరకు ఇంటికి వచ్చిన సమయములో నా తండ్రిగారికి తెలిసిన ఒక వైద్యునికి software చేయాలి అని చెప్పారు. నేను ఇప్పుడే చదువుచున్నాను. కంప్యూటర్ తెలుసును, కాని నా వల్ల ఎలా software develop చేయగలను? అని తండ్రిగారి వద్ద అడిగాను, 12వ తరగతి చదువుచున్నప్పుడే నీకు కంప్యూటర్ తెలుసును. అలాగైతే ఇప్పుడు నీకు ఏమి తెలుసును? నీ వల్ల ఈ softwareను develop చేయలేవా? అని అడిగారు.

నాన్న గారు ఇలా అడిగేశారు అని నేను ఆ వైద్యుని వద్ద, ఆర్డరు తీసుకొని 2 నెలలో ఇస్తాను అని చెప్పి payment advance తీసుకొని వచ్చాను. ఎలా software develop చేయాలి అని నాకు తెలియదు. ఏమేమొ చేసి చూశాను. 1 నెల గడచి ఏమి చేయలేదు. ఒక రోజు కంప్యూటరుకు ముందుగ వెళ్లి కూర్చొని “యేసయ్యా నేను ఏమి చేసేది” అని ఒకే గందరగోళముతో, నాకు తెలిసి IT చదివిన స్నేహితులు ఎవరైనా ఉన్నారా అని చూసినప్పుడు ఎవరును లేరు. దాని తరువాత ఎక్కువగా google search



చేసి ఆయన అడిగిన దానికన్నా ఎక్కువగా program చేసి ఇచ్చుటకు దేవుడు నాకు సహాయము చేశారు. చక్కగా ఆయన ఎదురుచూసినందుకన్నా ఎక్కువగా చేసి ఇచ్చినట్లయితే, దీనిని ముగించిన వెంటనే ఆయన యొక్క భార్య గారికి ఒక program చేయవలెను అని అడిగి దానిని చేసి ముగించుటకు దేవుడు కృపను దయచేశారు. ఇదే నా యొక్క మొదటి project.

**సూపర్...! కళాశాలలో చదువుచున్నప్పుడే Software developer అయ్యారు. దాని తరువాత చదివారా? మీ careerను గురించి కొంచెం చెప్పండి?**



Computer Engineering చదివి ఆస్ట్రేలియా యొక్క Sydneyలో గల Macquarie universityలో Masters in Information Technology చదువుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. అక్కడ చదివిన రోజులలో అనేక పారిశ్రామిక విషయములను నేర్చుకొని IT రంగంలో వర్ధిల్లుటకు దేవుడు జ్ఞానమును కృపను ఇచ్చారు. నేను ఆస్ట్రేలియాలో చదువుచున్నప్పుడే, ఇండియాలో ఒక జట్టు తయారయ్యి వారు Softwareలో ఎక్కువ విషయములను చేయుచున్నారు.

నేను చదివి ముగించి ఇండియాకు వచ్చి teamను ఉంచి బిజినెస్ చేస్తున్నాను. ఒక రోజు మరలా నా నాన్నగారు నా వద్దకు వచ్చి Streaming software ఒకటిని తయారు చేసి ఇవ్వమని చెప్పారు. దేవుని కృపచేత దానిని కూడ చేసి ముగించుటకు దేవుడు సహాయము చేశారు. దానినుండి అడుగడుగునా హెచ్చించి అనేక innovative అయిన కార్యములను వినియోగదారులు కోరుకొనిన కోరికమేరకు చేసి ఇచ్చాము. ఇలా business అభివృద్ధి చెందుటకు ప్రారంభించింది.

**దేవునికే మహిమ! Careerలో దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించి హెచ్చించారు. మీ యొక్క వివాహ జీవితము ఎలా ఉండినది?**

2010వ సంవత్సరం మే నెల సునిత అనబడే అందమైన మరియు ప్రార్థించే ఆత్మీయ భార్యను దేవుడు నాకు ఇచ్చారు. కాని 12 సంవత్సరములు బిడ్డ కొరకు మేము వేచియున్నాము. ఆ సమయము మా జీవితములో మిక్కిలి కష్టమైన సమయము అని చెప్పవచ్చును. మేము ఎదురుచూడని విధముగా విశ్వాసము శోధించబడినది. సమాజము ద్వారా కలిగిన ఒత్తిడిలు, జీవితపు సందేహములను దాటుకొని దేవుని యొక్క వాగ్దానము కొరకు వేచియుండుట అన్నది అంత సులభమైన విషయము కాదు. "నిరీక్షణ గలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి." (రోమా 12:12) అనే వాక్యము మమ్మల్ని నడిపించింది. సంఘము, కుటుంబము, మరియు సన్నిహిత స్నేహితులు మమ్మల్ని ఉత్సాహపరచినది మాత్రమే కాదు వారిలో ఆదరణ మాకు మిక్కిలి సహాయముగా ఉండినది, బిడ్డకొరకు మాకు మిక్కిలి సహకరించింది. బిడ్డకొరకు మేము వేచియుండిన రోజులు విశ్వాసమును నిర్మించి నిలబెట్టినదేకాకుండ ఎక్కువ విషయములను నేర్చుకొనునట్లు చేసినది. 12 సంవత్సరములకు తరువాత ప్రభువు ఇచ్చిన వాగ్దానమును బట్టి 2023వ సంవత్సరము జనవరి నెల 17వ తేదీన స్టీవిన్ నోవా జోష్ అనే అందమైన మగ బిడ్డను ఇచ్చి మా యొక్క నిందను మార్చారు.



**హల్లెలూయా! దేవుడు మీ జీవితములో చేసిన విషయములను చూచినప్పుడు మిక్కిలి ఆశ్చర్యముగా ఉండినది. సరే ప్రస్తుతం మీరు ఏమి చేయుచున్నారు?**

2016వ సంవత్సరము సొంతముగా ఒక software developing కంపెనీని (Altrosyn Technologies Private Limited – US based) ప్రారంభించుటకు దేవుడు సహాయము చేశారు. ఇందులో ప్రస్తుతం 25కు ఎక్కువైన బాగ నేర్చుకొనిన developersను ఉంచి క్రొత్త విధమైన softwareలను రూపొందించుచున్నాము. 2000కు ఎక్కువైన projects చేసి ఇచ్చుటకు దేవుడు సహాయము చేసియున్నారు. అది మాత్రమే కాదు CD TECH INNOVATIONS PRIVATE LIMITED అనబడే ఇంకొక Indian based IT companyని దేవుడు ఇచ్చి అందులో 25 మంది ఉద్యోగము చేయుచున్నారు.

**యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుకున్నారు?**

చదువులో వరుసగా ఓటములను మాత్రమే చూస్తూ వచ్చిన, దేనికి పనికి రాని నన్ను దేవుడు నేడు తనయొక్క అనంతమైన జ్ఞానముచేత నింపి TECH SCIENTISTగ మార్చి, గ్రహించలేని కార్యములను నా ద్వారా చేయుచున్నారు. యవ్వనస్థులైన మీరు ఏ కష్టమైన మార్గములో వెళ్లినను, నమ్మకములో స్థిరముగా ఉండండి, ప్రార్థనలో వేచియుండండి కన్నీటితో విత్తువారు గంభీరముతో కోయుదురు. మీ జీవితమును గురించి దైవ ప్రణాళిక మీద నమ్మకముంచండి. దేవుని యొక్క వాగ్దానము ఖచ్చితముగా నెరవేర్చబడును. ఏమి అవమానములు నిందలు, పోరాటములు వచ్చినను, ప్రభువునందు నిలిచియుండునప్పుడు ప్రభువు అన్నింటిని సంపూర్ణముగా చేసి ముగించును.

**ప్రియమైన యవ్వనస్థులారా! నేడు మీరు కూడ సహోదరుడు గాడ్విన్‌లాగ చదువుటకు ఇష్టములేకుండ, ఏదైన సాధించవలెను అనే కోరికతో ఉన్నారా? ప్రభువు ఖచ్చితముగా మీకు సఫలము చేయును. అందుకు మీరు వేచియుండవలెను, వాగ్దానమును విశ్వసించి ప్రార్థించండి, ఖచ్చితముగా మీరు హెచ్చుదలను పొందుకొనెదరు!**

# ఆకర్షణీయమైన ప్రేమ... చేదైన వివాహం!



Heart Beat

నేను +2 చదువుచున్నాను. ప్రేమించుట తప్పు అని అందరు అనుచున్నారు. Arranged Marriages ఎక్కువగా Divorceలోనే ముగియుచున్నది. అందుకు Love Marriage చేసుకొనవచ్చునే. మేము ప్రేమించేటప్పుడే ఒకరిని ఒకరు అర్థం చేసుకొనుటవలన Arranged Marriage కన్నా Love Marriage మంచి అని నేను తలంచుచున్నాను. మీరు ఎందుకు అది తప్పు అని చెప్పి మమ్మల్ని విడదీయుచున్నారు? – కార్తీకా, క్రిష్ణగిరి.

ప్రియమైన సహోదరి కార్తికా, మీ యొక్క వాదన వినుటక సరైనదే కావచ్చును, లోతుగా విశ్లేషించి చూసినట్లయితే పలు నిజములు మీకు తెలియును. చాలా Arranged Marriage Divorce అయ్యేది నిజమే. అదే సమయములో ఎక్కువపక్షముగా Love Marriages మొత్తము సమస్యలతోను, పోరాటములతోను, ఆత్మహత్యలోను ముగియుటను మనకు తెలిసిన నిజమే! కారణం, పలు సార్లు ప్రేమ 6th, 7th చదువుచున్నప్పుడే ప్రారంభమగుచున్నది. ఆ తరహాలో కలిగే ప్రేమ లేదా ఆకర్షణ రాబోయే జీవితానికి ఒకటే చెప్పవచ్చును.

ఇంకా 6th, 7th చదివే విద్యార్థులకు, తన జీవిత భాగస్వామిని ఎంచుకొనుటకు తగిన పక్వత, వెదకుటకొరకైన ఓపిక లేదు. అందువలన Wrong Choice చేయుచున్నారు. 60 సంవత్సరము లేదా 70 సంవత్సరము కలిసి జీవించవలసిన బంధమును ఎంచుకునే పక్వత, తెలివి లేనందువలన 3 నెలలు లేదా ఎక్కువ పక్షముగా 9 నెలలో ప్రేమ చేదయి, బంధము విరిగిపోయి, ప్రేమ తగ్గిపోయి, కోపము, మంట, మూర్ఖత్వము మిగులే వివాహముగానే కనబడును.

ఒక +2 చదివే విద్యార్థికే లేదా +1 చదివే విద్యార్థినికో వివాహమయినదానిని గురించి ఏమి తెలియును. సినిమా, అంతర్జాలము చూపించే విధముగా వివాహము అనునది వట్టి ప్రేమ, పాట, ఆట మాత్రమే కాదు, దానిని దాటుకొని వివాహము అనునది రెండు మనసులు ఒకటయి.

- ఒకరి యొక్క అభిప్రాయములను మరొకరు అర్థము చేసుకొనుట.
- నిజమైన ప్రేమను తెలియజేయుట.
- మరొకరి ఉద్దేశమును, అభిప్రాయమును గౌరవించుట.
- పద్ధతిగా, మరొక మహిళల/పురుషుల మొహమును చూడకుండ జీవించుట.
- మనస్సులోను, శరీరములోను ద్రోహము చేయకుండుట.
- క్రొత్త బాధ్యతలను ఓపికతో చేయుట.



- ఒకరి బరువును ఒకరు మోయుట.
- ఒకరికి ఒకరు త్యాగము చేయుట.
- ఒకరి లోపాలను ఒకరు సహించుకొని, సహాయము చేసి జీవిత చక్రమును మెల్లగా జరుపుట.

**ఇలా ఇంకా అనేక అలవాట్లు, మంచి గుణములు నిండినదే వివాహ బంధం.**

## కాని ప్రస్తుత రోజులలో 'D లేదా A culture' వ్యాపించినది.

## D – Divorce (విడాకులు) A-Abandonment (చేయివిడుచుట)



- తలంచినది జరుగలేదు, **so divorce.**
- నేను కోరుకున్నట్లు ఆమె/అతడు లేదు, **so divorce.**
- నేను చెప్పినదానిని ఆమె/అతడు వినలేదు, **so divorce.**
- నాకు ఆత్మగౌరవం లేదు, **so divorce.**
- నీకు నన్ను ఇప్పుడు నచ్చడంలేదు, **so divorce.**
- నేను సంపాదిస్తున్నాను, నా కోరిక ప్రకారముగానే అన్ని జరుగవలెను, **so divorce.**
- నీ కన్నా అతనిని/ఆమెను నాకు నచ్చుచున్నది. ఇష్టం ఉంటే ఉండు లేదంటే ఇంటిని వదిలి బయటికి వెళ్లిపో అనబడేది నేటి వివాహ బంధముల యొక్క పరిస్థితి.



## గడచిన 2023వ సంవత్సరము జరిగిన ఒక నిజ సంఘటన:

ఒక చెల్లెలు +1 చదువుచున్నప్పుడు ప్రేమలో పడి, దానికి చదువును నిలిపి, పెద్ద వారిని ఎదిరించి వివాహము చేసి, ప్రస్తుతం చేతిలో బిడ్డతో చేయి విడువబడిన పరిస్థితిలో, సహాయము కొరకు చెయ్యి చాచి నిలబడే లక్షణం. ప్రేమించి పెళ్ళి చేసుకొన్న ఆమెయొక్క ప్రేమికుడు ఇంకొక అమ్మాయిని కోరుకుని ఆమెతో వెళ్ళిపోయాడు. ఇప్పుడు ప్రేమించిన వాడును లేడు, ప్రేమ లేదు, కుటుంబము కూడా పక్కనపెట్టేసింది, నడీ రోడ్డు మీద పసిబిడ్డతో....

చదువుకునే వయస్సులో యవ్వనస్థుల యొక్క ప్రాముఖ్యత అందము, బాహ్యసౌందర్యము, విలాసవంతమైన జీవితమే అయినందువలన, వివాహమునకు తరువాత అంతరంగమందున్న జీవితమునకు, కుటుంబ జీవితమునకు అవసరమైన ఓపిక, దయ, ప్రేమ, వదిలినందువలన, క్షమాపణ, పద్ధతి వంటివాటికి ప్రాముఖ్యత ఇచ్చుటకు మరచి పోవుచున్నారు. కాబట్టి ఇటువంటి Divorce సంఘటనలు జరుగుచున్నవి.

వివాహము కొరకైన వయస్సు వచ్చేటప్పుడే దాని గురించిన సరైన అవగాహన పట్టు వస్తుంది. కాబట్టి తమ కొరకు నిశ్చయించబడినవారిని వివాహమునకు తరువాత అర్థం చేసుకొని, వివాహము అనే బంధమునకు అవసరమైన పద్ధతి, శీలము, మంచినడత, ప్రేమ, క్షమించే గుణము, వదులుకొనుట మరియు ఓపిక గ్రహించి పనిచేయునప్పుడు, ఏ వివాహమయినను చక్కగా ఉండును.

చదువుకునే వయస్సులో పూర్తి అవగాహన చదువుమీద ఉండినట్లయితే మాత్రమే చదువులో విజయమును పొందుకొనగలము. లేదంటే, తలంపులు దిశలుమారి, జీవితము దారి తప్పి వీదిలో వట్టి చేతులతో నిలబడే పరిస్థితి కలుగుతుంది. +2, college, పై చదువు ఇవి అంత చదివే వయస్సే. దానిలో వచ్చిన అశ్రద్ధ, ఆలోచన చెదరుట లేకుండా, పూర్తి శ్రద్ధతో చదువుటకు ప్రయత్నించండి. చదివి ముగించి ఒక మంచి విజయవంతురాలిగా జీవితమును జీవించేటప్పుడే మీ జీవిత భాగస్వామి కూడా మిమ్మల్ని గౌరవిస్తారు. మీరు సాధించే చెల్లెలిగా ఉండవలెను. జారిపోయిన అబలగా ఉండకూడదు.

అనేక సందర్భములలో మన కన్నులకు హృదయమునకు నచ్చిన విషయము, సరైన విషయము కాదు. లేఖనము చెప్పుచున్నది; "ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును." (సామె. 14:12). కాబట్టి మీ యొక్క ఆలోచన, పని, సామర్థ్యము అన్ని చదువులో ఉండేటప్పుడే, అన్నిటిలోను విజయమును పొందుకొనుటకు అవకాశము కలదు కాబట్టి ఆలోచించి పనిచేయండి!



# దాహం!

ఒక మనిషి ప్రాణముతో జీవించుటకు ఆహారము ఎంత ముఖ్యమో, ఆ స్థాయికి మంచి నీరు కూడ ముఖ్యం. మనిషి యొక్క శరీరములో 60 శాతం మంచి నీరే కలదు. ఈ స్థాయి శరీరములో తక్కువగునప్పుడు దాహము కలుగుచున్నది. శరీరములో కలిగే దాహమునకు ఎలా మంచినీరు తగుచున్నదో, అదేవిధముగానే ఆత్మలో కలిగే దాహమునకు తీర్చుటకు జీవజలమైనటువంటి యేసు ద్వారా మాత్రమే అవుతుంది. అందువలన ఆయన, "ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను". (యోహాను 7:37) అన్నారు. ఎవడు జీవజలమైనటువంటి యేసయ్యా మీద దాహముగా ఉన్నారో వానిలో జీవనది బయలువెళ్లును. వాడు వెళ్లు స్థలమంతా పచ్చదనము కలుగును.

ఎలిషాకు తన యజమానుడైనటువంటి ఏలీయాలో ఉండే అభిషేకమునకు పొందుకొనవలెనన్నకోరిక దాహము ఉండినది. ఏలీయా యొక్క పరిచర్య రోజులు ముగిసి ఆయన పరలోకమునకు తీసికొని పోబడే సమయములో, ఈ రోజు ఎలాగైన తన యజమానుని మీద గల అభిషేకమును పొందుకొనవలెనన్నటువంటి తలంపుతో, ఏలీయా వెళ్లిన అన్ని స్థలమునకు ఎలిషా వెంబడించి వెళ్ళుటకు నిర్ణయించుకున్నారు. దీనిని ఎరిగిన ఏలియా, ఎలిషాను శోధించునట్లు ఆయనను అడ్డగించుటకు ప్రయత్నించారు. అయినను ఎలిషా ఏలియాను వదలకుండా వెంబడించి వెళ్లారు.




చివరిగా ఇద్దరు యొర్దాను ఒడ్డున నిలబడ్డారు. **"వారు దాటిపోయిన తరువాత ఏలీయా ఎలిషాను చూచి-నేను నీయొద్దనుండి తీయబడకమునుపు నీకొరకు నేనేమి చేయకోరుదువో దాని నడుగుమని చెప్పగా ఎలీషా-నీకు కలిగిన ఆత్మలో రెండుపాళ్లు నా మీదికి వచ్చునట్లు దయచేయుమనెను. అందుకతడు-నీవు అడిగినది కష్టరముగా నున్నది; అయితే నీయొద్దనుండి తీయబడినప్పుడు నేను నీకు కనబడినయెడల ఆ ప్రకారము నీకు లభించును, కనబడనియెడల అది కాకపోవునని చెప్పెను." (2 రాజులు. 2:9,10).**

ఏలియా ప్రవక్తల పుత్రుడు ఎన్ని సార్లు ఆటంకపరచినను, అభిషేకము మీద ఉండిన దాహము, కోరిక ఎలిషాలో తగ్గకుండ ఉండినందువలన, ఏలియా సుడిగాలిలో పరలోకమునకు తీసికొని పోబడేటప్పుడు వెంబడించి వెళ్ళి, ఏలియాను చూచి ఆయనలో ఉండిన అభిషేకమును రెండింతలుగా పొందుకొన్నారు. ఆటంకములను చూచి ఎలిషా సొమ్మసిల్లి పోలేదు, ఎన్ని ఆటంకములు వచ్చినను సువార్త మీద తీరని దాహము ఉండినందువలన వీటిని పొందుకొని దేవునికొరకు ధృడముగా లేచారు. మీరు కూడ దేవుని వద్దనుండి అభిషేకమును, వరములను పొందుకొనుటకు, చాలా రోజులు వేచియుండి పొందుకొనకుండా

ఉండినట్లయితే, సొమ్మసిల్లి పోకుడి. ఎలిషా వలె దాహముతో ప్రభువు వద్ద అడగండి, పొందుకొనెదరు. 'దప్పి గలిగినవానిమిద నీటిని కుమ్మరించెదను' అని చెప్పినవారు, చెప్పినట్లుగా మీ మీద ఆయన యొక్క ఆత్మను, అభిషేకమును కుమ్మరించి మిమ్మల్ని ఉపయోగించును.

జర్మనీలో పుట్టి పెరిగిన రేయ్‌న్‌హర్డ్ బోన్‌కెకు (Reinhard Bonnke) ఆఫ్రికాలో పరిచర్య చేయవలెను అనబడే తీరని దాహము కోరిక ఉండినది. 1967లో ఆఫ్రికాలో తనయొక్క పరిచర్యను ప్రారంభించిన ఆయనకు ప్రారంభములో వ్యతిరేకతలు, పోరాటములు వచ్చినది. ఇందువలన సొమ్మసిల్లిపోయిన ఆయనకు దేవుడు దర్శనములో రక్తము ప్రోక్షించబడి ఆఫ్రికాను చూపించి, 'ఆఫ్రికా కాపాడబడును' అనబడే తమయొక్క స్వరమును ధ్వనింపజేశారు. దీనికి తరువాత పరిస్థితి నిమిత్తం కృంగిపోయిన బోన్‌కెకు ఆత్మ దాహము మరల ఊపిరిపోసుకొనుటకు ప్రారంభించబడి, ఆఫ్రికాలో తనయొక్క పనిని తీవ్రపరచుటకు ప్రారంభించారు. ప్రారంభములో కొన్ని 100 మంది కలుసుకొనిన పలు లక్షలకొలది ప్రజలు పాల్గొని, యేసుని సొంత రక్షకునిగా అంగీకరించుటకు ప్రారంభించారు. ఇతని ద్వారా ఆఫ్రికా ఖండములో పెద్ద కదలిక ఏర్పడినది. దాదాపుగా 83 మిల్లియన్ ప్రజలను ప్రభువు ఇతని ద్వారా ముట్టారు.

ఆఫ్రికా ఖండములో పరిచర్య చేయవలెను అనబడే దాహముతో ఉండిన రేయ్‌న్‌హర్డ్ బోన్‌కెకు ప్రభువు తనయొక్క పరిశుద్ధాత్మ అభిషేకమును హద్దులేకుండా కుమ్మరించి ఆయనను ఉపయోగించినదానివలె, మిమ్ములను కూడ ఉపయోగించును. దీనికి మీరు చేయవలసినది ఒకటే ఒకటి మాత్రమే. ఆత్మలకొరకైన దాహమును ఇవ్వండి అని కోరికతో బ్రతిమలాడండి, అప్పుడు ఆత్మలను ఆదాయము చేసే వరములను మీరు పొందుకొనెదరు.





నశించిపోవుచున్న ఆత్మలు నిత్య జీవమును పొందుకొనవలెను అనబడే దాహము యేసు క్రీస్తులో ఉండినది. యేసయ్యకు సమరయ స్త్రీకి మధ్యలో జరిగిన సంభాషణ ధ్యానించునప్పుడు ఆయనలో ఉండిన ఆత్మ దాహమును అర్థం చేసుకొనగలము. యేసు సమరయ స్త్రీయొక్క మనస్సు యొక్క దాహమును అర్థం చేసుకొని ఆమెను చూచి, **"నేనిచ్చు నీళ్ళు త్రాగు వాడేప్పుడును దప్పిగొనడు; నేను వానికిచ్చు నీళ్లు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను" (యోహాను 4:14).** సమరయ స్త్రీ యొక్క ఆత్మ దాహమును తీర్చిన యేసు, ఆమె ద్వారా సమరయ పట్టణములోగల అనేక ఆత్మలను కలిసి వారియొక్క దాహమును తీర్చెను.

నాకు ప్రియమైన యవ్వనస్థులారా, ప్రభువైన యేసు క్రీస్తు అంతరంగములో ఉండే అన్ని ఆత్మ దాహములను తీర్చే జీవజలముగా అంతరంగమందున్నారు. "నా యందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్లు వాని కడుపులో నుండి జీవ జలనదులు పారునని బిగ్గరగా చెప్పెను" (యోహాను 7:38). మీరు కూడ సమరయ స్త్రీవలే దాహముతో మీ చుట్టూ ఉండే ప్రజలను చూచి వెళ్లి, వారియొక్క ఆత్మ దాహమును తీర్చే పాత్రలుగా పనిచేయుటకు ప్రారంభించండి. మీ ద్వారా విస్తారమైన కోతను యేసు ఇచ్చును.






# స్తుతించండి... హెచ్చించబడెదరు!



"అంతట రాజు ఆజ్ఞ ఇయ్యగ బంట్రౌతులు దానియేలును పట్టుకొనిపోయి సింహముల గుహలో పడద్రోసిరి; పడద్రోయగా రాజు నీవు అనుదినము తప్పక సేవించుచున్న నీ దేవుడే నిన్ను రక్షించునని దానియేలుతో చెప్పెను". (దానియేలు. 6:16).

దానియేలు పరాయి దేశములోనుండి బానిసగా బబులోను దేశమునకు కొనిపోబడ్డాడు. బానిసగా ఉండినవాడిని కోటలో అధికారిగా దేవుడు హెచ్చించి యున్నారు. "ఇతడు అన్య దేశములోనుండి వచ్చినవాడు, మన యొక్క దేశములోనికి వచ్చినవాడు ఉన్నత పదవిలోనికి వచ్చాడు, ఇతనిని అణగద్రొక్కాలి అని అధికారులకు దానియేలు మీద ఈర్ష్య కలిగినది. దానియేలు మీద ఏదైన నేరము కనిపెట్టి, అందులో అతనిని చిక్కబెట్టుటకు ఎదురుచూచుచున్నారు. కాని దానియేలు నిజాయితీపరుడైనందువలన, వారి వలన అతని వద్ద ఎటువంటి దోషమును కనుగొనలేకపోయిరి. కాబట్టి 30 రోజులు ప్రజలు అందరు రాజును తప్ప వేరే ఏ దేవుడిని మ్రొక్కుటయో, వాటిని చూచి విన్నపములు చేయుట చేయకూడదు. అలా చేసినట్లయితే సింహముల గుహలో వేయబడవలెను అని రాజును తంత్రముగా ఏమార్చి చట్టమును రూపొందించారు.

దానియేలు ఆ నూతన చట్టమును గురించి వినినను తాను ప్రతిరోజు చేస్తున్నట్లుగానే 3 పూటల మోకరిల్లి ప్రార్థన చేసి స్తోత్రము చెల్లించాడు. అతడు ప్రార్థన చేసినదానిని చూసిన ఈ యొక్క ఈర్ష్య కలిగిన అధికారులు, దర్యావేషు వద్ద పరుగెత్తిపోయి, 'దానియేలు తన యొద్ద దేవుని వద్ద ప్రతిరోజు మూడు పూటల ప్రార్థన చేయుచున్నాడు' అని చెప్పారు. దర్యావేషు రాజునకు దానియేలు ఎంతో మిక్కిలి ఇష్టము అయినందువలన, అతనిని కాపాడుటకు సాయంత్రమువరకు ప్రయత్నించారు. కాని, రాజా ఒక చట్టములో సంతకము చేసినట్లయితే, అతని ద్వారా కూడ దానిని మార్చుటకు కుదరదు. వేరే మార్గము లేకుండా దానియేలును భయంకరముగా సింహములు గుహలో వేయమని ఆజ్ఞాపించారు.



ఆ రోజు రాత్రి, దానియేలును తలంచుకొని దర్యావేషుకు నిద్ర రాలేదు. ఉదయమున, ఆయన సింహముల గుహదగ్గరకు పోయి, 'జీవముగల దేవుని సేవకుడవైన దానియేలూ, నిత్యము నీవు సేవించ్చుచున్న నీ దేవుడు నిన్ను రక్షింపగలిగెనా?' అని అడిగెను. గుహలోనుండి ఒక శబ్దము వినిపించింది. "రాజా, సింహములు నాకు ఏహానియు చేయకుండ వాటి నోళ్లు మూయించెను" అని దానియేలు దర్యవేషుతో చెప్పారు. దర్యావేషుకు ఒకటే సంతోషం! దానియేలును సింహముల గుహలోనుండి పైకి తీయునట్లు ఆజ్ఞాపించారు. సింహములు దానియేలుకు హానిచేయలేదు, ఆ



ఆపదనుంచి ప్రభువు బయటికి తీసుకొని వచ్చి దానియేలును తప్పించారు అనే చరిత్ర దానియేలు 6వ అధ్యాయములో వ్రాయబడియున్నది. ఈ భాగము మనము చదివేటప్పుడు దానియేలు దేవుడిని ఎడతెగక ఆరాధించేవారు మరియు ఆయనను ఎల్లప్పుడు స్తుతించి స్తోత్రించువారు అన్నదానిని తెలుసుకొనగలము. (**దానియేలు 6:10,20**).

**"నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను, నిత్యము ఆయన కీర్తి నా నోట నుండును."** (కీర్తనలు. 34:1). ఇందులో 2 విషయములు ఉన్నవి. ఒకటి, ప్రభువును సన్నుతించుట, రెండవది, ఆయనను కీర్తించుట. ఈ రెండు విషయములును దానియేలుకు కలదు. ప్రభువును స్తోత్రించుట అనగా కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట. మనకు ఎవరైన ఉపకారము చేసినట్లయితే వారికి కృతజ్ఞతలను చెబుతాము. మనము జీవముతో ఉండుట ప్రభువు యొక్క కృప. ప్రభువు ప్రతిరోజు మన ప్రాణమును కాపాడుచున్నాడు. మన యొక్క ప్రార్ధనకు జవాబునిచ్చుచున్నాడు. ఇలా ఉపకారములు చేసిన ప్రభువుకు మనము కృతజ్ఞతలు చెల్లించవలెను.

రెండవదిగా, నిత్యము ఆయన కీర్తి నా నోట నుండును. కీర్తి అనగా దేవుని పొగడుట (Praising in the Lord). ప్రభువు యొక్క నామములు, శక్తులు, అద్భుతములను చెప్పి పొగడుటే కీర్తించుట. మీరు మంచివారు, మీరు గొప్పవారు, మీరు పరిశుద్ధుడు, మీరు అద్భుతములను చేయువారు, మీరు అతిశయములను చేయువారు, మీరు ఎల్రోయి, మీరు ఎల్షడాయి, మీరు యెహోవా యీరే అని ఆయన యొక్క పేర్లను చెప్పి ప్రభువును పొగడటం. ఇవి రెండు అవసరము.

నేడు ప్రభువు మిమ్మల్ని చూసి చెప్పుచున్నారు, నా పిల్లలారా, నా జనమా, ఎడతెగక మీరు దానియేలు వలె ఆరాధించినట్లయితే మీరు తప్పించబడెదరు. మీరు జయము పొందుకొనెదరు. మీరు ఎడతెగక ఆరాధించేవారుగా ఉండవలెను. దేవుడిని స్తుతించి, స్తోత్రించేవారుగా ఉండవలెను. అప్పుడు ఈ అద్భుతములను మీ యొక్క జీవితములో జరుగును అని నేడు ప్రభువు మీకు చెప్పుచున్నారు.

ప్రపంచములో మొట్టమొదటిసారిగా మిక్కిలి బ్రహ్మాండముగా యెరూషలేము దేవాలయము నిర్మించబడి, దేవాలయ ప్రతిష్ఠ చేయునప్పుడు, వారు ఏకమనస్సుతో బూరలను ఊది, ఏకశబ్దముతో ప్రభువును స్తుతించి స్తోత్రించి పాడారు. అలా వారు ఏకముగా స్తోత్రించు పాడినప్పుడు దేవునియొక్క ఇల్లయినటువంటి దేవాలయము మేఘముచేత నింపబడినది. ప్రభువు యొక్క మహిమ ఆలయమును నింపినది అని (**2 దినవృత్తాంతములు. 5:13,14**) వాక్యములు చెప్పుచున్నది. అప్పుడు, మనము ఏకమనస్సుతో దేవునిని స్తుతించి పాడునప్పుడు, దేవుని యొక్క ఆలయము దేవునియొక్క మహిమచేత నింపబడుచున్నది.

నాడు దేవుని స్తుతించి పాడినప్పుడు దేవుని యొక్క మహిమ దేవుని యొక్క ఆలయమును నింపినది. నేడు దేవుని ఆలయమైనటువంటి మనము దేవుని యొక్క మహిమ చేత నింపబడవలెనంటే, మనము ఆయనను స్తుతించి పాడ వలెను. అప్పుడు మనము దేవుని యొక్క మహిమ చేత నింపబడి అనేకులకు ఆశీర్వాదముగల పాత్రగా ఉంటాము. మనలని చూచే అందరు ప్రభువు యొక్క మహిమను గ్రహించ వలెను.



ప్రియమైన యవ్వనస్థులారా! దానియేలు వలె ఎల్లప్పుడు స్తోత్రించే యవ్వనస్థులైనటువంటి మిమ్మల్నే దేవుడు ఎదురుచూస్తున్నాడు. సింహముల గుహలో వేసినను తించండి! మీరు ఆరాధించే దేవుడు మిమ్మల్ని విడిపించుటకు శక్తిమంతుడుగా ఉన్నారు.

# వీరము కలిగిన తిమోతి

భాగము-6



Hi friends, అందరు ఎలా ఉన్నారు? వీరము కలిగిన తిమోతి అనబడే ఈ శీర్షిక ద్వారా మిమ్మల్ని కలుసుకొనుటలో నాకు మిక్కిలి సంతోషము. ప్రతి నెల ఈ శీర్షికలో మీకు ఉపయోగకరమైనదిగా ఉన్నది అని విశ్వసించుచున్నాను. మనము గడచిన నెల తిమోతికి ఇవ్వబడిన మొదటి బాధ్యతను, ఆయన ఎలా నిజాయితిగా ఉండి దానిని చేసి ముగించారు అన్నదానిని చూశాము.

**ఈ నెల ఏమి చూడబోవుచున్నాము? Any guess? సరే, రండి శీర్షికలోనికి వెళ్దాము.**

పౌలు తనయొక్క మూడవ పరిచర్య ప్రయాణము చేయునప్పుడు ఎఫెసు పట్టణములో బసచేయుచుండినప్పుడు కొరింథీ సంఘములో ఉన్నటువంటి సమస్యలను గురించి విన్నారు. రోమా సామ్రాజ్యములో రోమా మరియు అలెక్సండ్రియా పటణములకు తరువాత కొరింథు పట్టణము మూడవ పెద్ద నగరముగా ఉండినది. అక్కడ కామ దేవతయొక్క గుడి ఉండినందువలన నగరములో దేవదాసిల యొక్క సంఖ్య ఎక్కువగా ఉండినది. కొరింథి నగరములో మాత్రమే కాకుండా కొరింథు సంఘములో కూడ అసభ్యకరమైన పరిస్థితి నెలకొంది. సంఘము వాగ్వాదములచేత విభాగించబడినది. ఒకరి మీద ఒకరు ప్రభుత్వ న్యాయస్థానములలో వ్యాజ్యములను ప్రారంభించియున్నారు. పౌలు యొక్క ప్రసంఘమును కూడ ఎదిరించే పరిస్థితి అక్కడ ఉండినది. విశ్వాసులు ఆత్మీయ ఎదుగుదలలో తగ్గించబడుటకు ప్రారంభించారు. విగ్రహములకు ప్రతిష్టించిన ఆహారమును తినుట, లోక విషయము మీద మోహము కలిగియుండుట, వ్యభిచారము, వేశ్యతనము వంటి పాప విషయములు అక్కడ ఉండినది. వీటిని తీర్చుటకు పౌలు తిమోతిని అక్కడికి పంపారు. (దీని నిమిత్తముగా, నాకు ప్రియమైన, ప్రభువునందు నిజాయితి గల నా కుమారుడైనటువంటి తిమోతిని మీ వద్దకు పంపాను.

## Major Problems in the Church at Corinth

- Division in the church
- A party spirit, exalting preachers
- Enamored by the wisdom of the world
- Carnality among the members
- Lack of growth
- Sexual immorality
- Lack of church discipline
- Tolerating sin in the church
- Going to law against a brother
- Marriage problems
- Confusion over marriage and divorce issues
- Eating meats offered to idols
- Sinning against weaker brethren
- Putting a stumbling block before brethren
- Lusting after evils things
- Murmuring against God
- The woman's covering and being holy
- Perversion of the Lord's Supper
- Irregularities and disorder in public worship
- Improper role of women in the church
- Contention over and abuses of spiritual gifts
- Creating confusion in the church
- Mistaken view of the resurrection
- Misunderstanding about the collection
- *There are some things that have not changed in the church!*

నేను ఎక్కడ ఏ సంఘములోను బోధించుచున్నటువంటి ప్రకారము క్రీస్తునందుగల నా ప్రవర్తనను ఆయన మీకు జ్ఞాపకపరచును **(1 కొరింథీ 4:17).** కొరింథు సంఘమునుంచి కొన్ని పౌలుయొక్క కొన్ని బోధనలను ఎదిరించుచున్నారు.

చిన్న వయస్సునుండి భక్తితో పెంచబడిన తిమోతికి కొరింథి సంఘములో అప్రఖ్యాతికరమైన పరిస్థితి దిగ్భ్రాంతిని కలుగజేసియుండవచ్చును. యవ్వనస్థుడైనటువంటి తిమోతికి ఇది ఒక సవాళైన విషయము ! ఏలయనగా తనకన్నా వయస్సులో పెద్దవారిని, ఆ సంఘములో ప్రధానమైనవారిని కలిసి, పౌలు తన వద్ద చెప్పినటువంటి మాటలను చెప్పవలసి యుండినది. ఒక వైపు తిమోతి చెప్పుటను అంగీకరించవచ్చును అయినను, మరోవైపు ఇతడు చిన్న పిల్లవాడే కదా ఇతడు చెప్పి మనము వినవలెనా? అని హేళన చేసే, విమర్శకులు కూడ ఉండవచ్చును.

తిమోతి సహజముగానే భయపడిన స్వభావము కలిగినవాడైనందువలన పౌలు కొరింథీ సంఘస్తులకు 1 కొరింథీయులకు 16:10లో (తిమోతి మీ వద్దకు



వచ్చినట్లయితే, ఆయన మీ వద్ద భయపడకుండుటకు చూడండి. నా వలె అతడు కూడ ప్రభువు యొక్క క్రియలను చేయువాడు) అని చెప్పుచున్నారు.

పౌలు తన వద్ద చెప్పినట్లుగానే తిమోతికి కొరింథి సంఘమునకు వెళ్లి తనకు ఇవ్వబడిన పనిని నెరవేర్చారు. కాని అక్కడ ఒకరికి ఒకరు జగడమాడుకొని తాము చేసే అక్రమములను సమర్థించుకునే స్వంతనీతిపరులుగా ఉన్నారు, తిమోతి వారి యొక్క పరిస్థితి చూసి సొమ్మసిల్లిపోయారు. ఆయన కోరుకొనిన స్థాయికి పెద్ద మార్పును అక్కడ ఏర్పరచుటకు కుదరలేదు. కాబట్టి సొమ్మసిల్లి, ఒక ఓటమికరమైన మనస్సుతో పౌలువద్ద వెనుతిరిగారు. అయినను ఓటమి పాలై వచ్చిన తిమోతిని పౌలు వదలలేదు, ఆయనను ప్రోత్సహించి ఆయన వద్ద ఎరస్తును కూడ చేర్చి పౌలు మాసిదోనియాకు పంపారు.

సంఘ పర్యవేక్షణ పనులను చేస్తూ వచ్చిన తిమోతికి మొట్టమొదటిసారిగా బయటిప్రాంతములలో సువార్తను ప్రకటించు అవకాశము కలిగినది. ఇంతవరకు తిమోతి తమ బృందమువారితో కలిసి తాను సువార్తను ప్రకటించుటకు వెళ్లియున్నారు. కాని ఇది ఆయనకు ఒక క్రొత్త అనుభవముగా ఉండియుండవచ్చును. కొన్ని రోజులకు తరువాత పౌలు వారితో మాసిదోనియాలో కలుసుకొని తనయొక్క సహపరిచారకులను ప్రోత్సహపరచారు.

కొరింథి సంఘము సమస్యలతో సొమ్మసిల్లిపోయి ఓటమి మనస్సుతో వచ్చి తిమోతిని ప్రోత్సహపరచే విధముగా కొరింథి సంఘమునకు పౌలు వ్రాసిన రెండవ పత్రికలో తన పేరుతో తిమోతియొక్క పేరును చేర్చుకున్నారు. సొమ్మసిల్లిన సహ పరిచారకులను అందరు అపోస్తలులును ప్రోత్సహించినందువలన, సహ పరిచారకులు పెద్ద పరిచారకులుగా బలపరచబడి సంఘమును పెంచుటకు కుదిరినది.

తిమోతి నాకు ఇవ్వబడిన మొదటి బాధ్యతను ఖచ్చితముగా చేసి ముగించినందువల్లనే ఆయనకు ఇంకొక బాధ్యతను ఇవ్వబడింది. కాని అది సవాళ్లు నిండినదిగా ఉండినది. అదేవిధముగానే మనము ప్రభువు మనకు ఇచ్చే విషయములలో నిజాయితి ఉండునప్పుడు. మనలను నమ్మి వరుసగా పనులగా ప్రభువు మనకు ఇచ్చును. అది ముందువాటికన్నా ఒక మెట్టు హెచ్చుయినదిగానే ఉండును. కాబట్టి అది సవాళ్లు నిండినదిగా ఉండినను మనల్ని సొమ్మసిల్ల జేసెందుకు కాదు. ఆ సవాళ్లకు శోధనలు మనలను బలపరచుటకొరకే. మీరు అటువంటి ఒక సవాళ్లును సాధించినట్లయితే, దేవుడు దేవుడు మిమ్మల్ని ఇంకొక కార్యమునకు తర్భీధునిచ్చును అని సంతోషమిచ్చును. ఆత్మీయ జీవితములో ఎదుగుటకు అదే ఒక గుర్తు.

ఇంకా తదుపరి శీర్షికలో మిమ్మల్ని కలుస్తాను.

- వీర శకం కొనసాగును....

அலசல்: கெத்சி கிளார்வின்

భావాలు




# ఆందోళన



యవ్వనస్థులైన మనము నేడు మిక్కిలి పోటి నిండిన ప్రపంచములో (Competitive World) జీవించుచున్నాము. మనము జీవించే ప్రతిరోజు పలు సవాళ్ళను నిండినది నిజమే. ఆ సవాళ్లను మనము మన భావాలను పలురకాలైనటువంటి విధములుగా బయలుపరచుచున్నాము. అందులోను ప్రత్యేకముగా, భయము – ఒంటరితనము – కోపము – అసహ్యము – మానసిక ఒత్తిడి వంట పలు వ్యతిరేకమైన భావాలను అనుభవించేవారిగా మీరు ఉండినట్లయితే ఈ భాగము మీ కొరకే!

**వయస్సు పైబడినవారిగా ఎక్కువ చింతిస్తారు అనబడే కాలం పోయి నేడు చిన్న పిల్లలు కూడ, యవ్వనస్థులు ఎక్కువ చింతించేవారిగా మారియున్నారు.**



తమ బాహ్య సౌందర్యమును గురించి చింత



జుట్టు రాలుటను గురించి చింత



వివాహ వయస్సు దాటుటను గురించి చింత




తమ చదువుకు తగిన ఉద్యోగము దొరుకునా అనబడే చింత



కుటుంబ నేపథ్యం మరియు ఆర్థికమును గురించి చింత

**అని పలు విషయములను గురించి చింతించే యవ్వనస్థులలో ఒకరా మీరు?**

ప్రియమైన యవ్వనస్థులారా! ఆకాశములో ఎగిరే పక్షులను గమనించి చూడండి. మనలాగే అవి కూడ ఎప్పటికప్పుడు ఆహారము, నివసించుటకు గూడు అని పలు అవసరతలు ఉండినను, ఏదైన ఒక పక్షి, "నేను ఎందుకు పుట్టాను" అనబడే తలంపులో చింతతో కూర్చొనియుండుటను మీరు చూచియున్నారా? పక్షులే ఇలా దేనిని గురించి చింతించకుండా సంతోషముగా ఉండుచున్నప్పుడు, దేవుని చాయగా సృజించబడిన మీ పరిస్థితి ఏమి?

## ఎక్కువగా చింతించుట వలన కలిగే దుష్ప్రభావాలు



- మానసిక ప్రశాంతతను చెరిచి, తడబాటును కలిగించును.
- ఆకలి లేమితనము మరియు నిద్రలేమితనము కలిగించును.
- తలనొప్పి, పొత్తికడుపు నొప్పి గుండెనొప్పి వంటి శారీరక సమస్యలు కలుగును.
- ఉద్యోగము మరియు చదువులో ఏకాగ్రత నిలపలేకపోవుట.
అకారణముగా మండిపాటుతోపాటు, మానసిక ఒత్తిడి హార్మోన్లను కార్టిసోల్ స్థాయిని హెచ్చించును.
- ఎక్కువగా తినుట, మధ్యపానము సేవించుట లేదా మత్తుపదార్థములు సేవించుట వంటి అనారోగ్యకరమైన విషయములకు మార్గములను తెరచును.

## అనేకులు ఈ చింత అనే వలలో చిక్కుకొనుటకు ప్రధాన కారణములు:

**• తాను తలచుకున్న విషయము జరగనప్పుడు,**

**• తలచుకున్న విషయము తలచుకున్న సమయములో జరగనప్పుడు.**

యేసు జీవించిన కాలములో, మార్తా, మరియా అనబడే ఇద్దరు సహోదరిల గురించి మీరు తెలుసుకొనగలరు. (లూకా 10:38-41) ఈ సంఘటనలో, ఈ సంఘటనలో అతిథిగానే ఇంటికి వచ్చిన యేసయ్యకు ఉపచారముచేయుటలో మార్తా పూర్తిగా తలమునకలయ్యింది.

కాని, మరియా యేసుయొక్క పాదాలవద్ద కూర్చొని ఆయన మాట్లాడుటను వినుచుండెను. తనకు సహాయము చేయుటకు మరియా రాలేదు అన్నదానివలన తనయొక్క చింతను యేసు వద్ద తెలియజేసిన మార్తాను గురించి మీరు ఏమి తలంచుచున్నారు?

మార్తా యొక్క చింత మీకు న్యాయముగా తెలియుచున్నదా! ఈ సంఘటనను మీరు కొంచెం తీక్షణముగా గమనించినట్లయితే, మార్తా యేసు కొరకే ఉద్యోగము (పరిచర్య) చేయుచున్నది. కాని మరియా 'ఇది నాకు యేసయ్య కొరకైన సమయము' అనే విషయములో స్పష్టముగా అవగాహన పొందినదానివలెనె సంబంధమునకు ప్రాముఖ్యతను ఇచ్చుచున్నది. దానినే యేసు కూడ "మరియా తనను వదిలి తీసుకొని పోబడని మంచి భాగమును తెలుసుకొనెను" అని తెలియజేశారు.

## చింతను అధిగమించుటకు లేఖనము చెప్పే సులభమైన పరిష్కారములు:

- దేనిని గురించి ఎక్కువగా ఆలోచించకండి; ప్రత్యేకముగా సణుగుకొనకండి (గందరగోళము నిలబడుతుంది).
- మొదటగా మిమ్మల్ని చింతకు గురిచేసే విషయములను ప్రభువువద్ద తెలియజేసి అందుకొరకు స్తోత్రము చెల్లించండి (దేవుని సమాధానము మీ యొక్క హృదయమును నింపును).
- స్తోత్రము చెల్లించిన తరువాత, ఆ విషయమును గురించి ప్రభువు వద్ద విన్నపము చేసేసి, ఆయన యొక్క పర్వతములో అంతా చూచుకొనబడును అన్నదానిని పూర్తిగా విశ్వసించండి (హృదయములోని భారము తొలగును).

**"దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి." (ఫిలిప్పీ. 4:6).**



దీనిని చదివే ప్రియమైన దేవుని యవ్వనస్థులారా! మనము జీవించే ఈ తాత్కాలిక ప్రపంచములో మనము ప్రతిరోజు ఎదుర్కొనే పోరాటములు, సమస్యలును మనకు పలు సందర్భములలో చింతను తీసుకొని వచ్చుట నిజమే. కాని మనము ఆ చింతలలో మునిగి నశించిపోకుండ ఉండుటకు ప్రభువుతో సంబంధము మిక్కిలి ముఖ్యం. " విరిగిన హృదయముగలవారికి యెహోవా ఆసన్నుడు నలిగిన మనస్సుగలవారిని ఆయన రక్షించును." (కీర్తనలు 34:18) అని దావీదు రాజు చెప్పుచున్నాడు. మనము దేవుని యొక్క వాక్యమును ఆస్వాదించే కొలది అది కొండవలె ఉండును లౌకిక చింతలను మంచువలె కరిగిపోవునట్లుజేసి, మనకు మానసిక సంతోషమును, సమాధానమును ఇచ్చును. గుర్తుంచుకోండి! దావీదు రాజువలె ప్రభువు యొక్క వాక్యమును చదువుటను, ఆయనవద్ద అన్నిటిని స్తోత్రముతో తెలియజేయుటను అలవాటుచేసుకొన్నట్లయితే దుఃఖము, ప్రయాస చింత మిమ్మల్ని అధిగమించదు.

# ప్రార్థించే హస్తముతో

## విద్యాశాఖ

విద్యాశాఖ 33 కోట్లమంది విద్యార్థులు విద్యనభ్యసించుచున్నారు. 14.8 లక్షల పాఠశాలలు, 43,796 కళాశాలలు, 1,133 విశ్వవిద్యాలయములు, 95.07 లక్షల ఉపాధ్యాయులును, 15.15 లక్షల అద్యాపకులును కలరు. ఇండియా దేశములో సుమారు 25 కోట్లమంది చక్కనైన విద్యార్హతలేనివారు అన్నది గుర్తించదగినది. ప్రతి సంవత్సరము 65 లక్షలు పట్టభద్రులు ఉత్తీర్ణత సాధిస్తున్నారు. ప్రస్తుతం శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు.

### ప్రార్థన విన్నపములు

- పాఠశాల, కళాశాలలో చదివే విద్యార్థులను దేవుడు కాపాడుకొనునట్లును, మంచి జ్ఞానమును అనుగ్రహించుటకును ప్రార్థించండి.
- మన దేశములో గల విద్యార్థుల మధ్యలో విద్యను గురించి చైతన్యము కలుగునట్లు ప్రార్థించండి.
- ఉపాధ్యాయులును మరియు అధ్యాపకులకు మంచి జ్ఞానము కలుగునట్లు, వారికి బాగా బోధించే సామర్థ్యమును ప్రభువు అనుగ్రహించుటకును ప్రార్థించండి.
- పాఠశాల, కళాశాల విద్యార్థులకు కలిగే విపత్తులు ఆటంకపరచబడునట్లును, వారి మీద దేవుని పాలన కలుగునట్లును ప్రార్థించండి.



## బాల్య నేరములు

NCRB నివేదిక ప్రకారము ప్రతి సంవత్సరము బాలికలపై నేరములు అధికమగుచున్నవి. నేరములో పాల్గొన్నవారిలో 76% మంది, 16 మొదలుకొని 18 వయస్సుగలవారు, లైంగిక సంబంధమైన POCSO కేసులు 1,885 చిన్నారులు ఖైదీగా చేయబడియున్నారు.

### ప్రార్థన విన్నపములు

- ఇండియాలో ఎక్కువగుచున్న బాలల నేరములు ఆపబడునట్లు ప్రార్థించండి.
- ఖైది చేయబడిన బాలలకు తగిన సలహాలనుయ అందించుటకును వారు విడిపించబడుటకును ప్రార్థించండి.
- చిన్నారులను నేరములలో పాల్గొనజేసే గుంపులు మారుమనస్సు పొందుటకును, వారికి వెనుకనుండి క్రియచేసే మోసకరమైన దురాత్మ చర్యలు నశించునట్లు ప్రార్థించండి.
- ఇండియాలోని అందరు బాలల నేరస్థులు రక్షించబడునట్లు ప్రార్థించండి.





# మద్యపాన అలవాటు

ఇండియాలో సుమారు 16 కోట్లకు ఎక్కువైనమంది మద్యపానము సేవించే అలవాటు కలవారు. వీరిలో 7.5 శాతము మంది స్త్రీలు. దేశములో మద్యపాన ప్రియులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఆంధ్ర మరియు తెలంగాణ ప్రథమ స్థానము వహించుచున్నది. అరుణాచల్ ప్రదేశములో ఎక్కువ మంది స్త్రీలు మద్యపానము సేవిస్తున్నట్లుగ నివేదిక వివరములు తెలియజేయుచున్నది. 15 సంవత్సరములకు పైబడిన 24% మంది మహిళలు మద్యము సేవించుచున్నారు. దేశములో 1.50 కోట్లమంది మహిళలు మత్తు అలవాటుకు బానిసగా ఉన్నారు.

## ప్రార్థన విన్నపములు

- మద్యపాన అలవాటులో బానిసగా మారియున్న సుమారు 16 కోట్లకు ఎక్కువైన ప్రజలు ఈ అలవాటునుండి విడుదలను పొందుకొనుటకు ప్రార్థించండి.
- వీరు బాల్యదశనుండే మత్తుకు అలవాటయి చదువును కోల్పోయి భవిష్యత్తు ప్రభావితం కాకుండునట్లు దేవుడు కాపాడుకొనునట్లు ప్రార్థించండి.
- మద్యపాఅనము సేవించే స్త్రీలను దేవుడు ముట్టుటకును, స్త్రీలు దేవునికొరకు లేచునట్లును, సాక్ష్యముగా జీవించునట్లు ప్రార్థించండి.



# జూలై 2024

## ప్రభుత్వ ఉద్యోగముకొరకు వేచియుండువారు

ప్రభుత్వ ఉద్యోగము కొరకు 53 లక్షల 74 వేల 1116 మంది నమోదు చేసుకొని వేచియున్నారు. 18 సంవత్సరములలోపు గల పాఠశాల విద్యార్థులు 10 లక్షల 69 వేల 609 మంది. 19 మొదలుకొని 30 వయస్సువరకుగల కళాశాల-విద్యార్థులు 23 లక్షల 63 వేల 129 మంది. 31 మొదలుకొని 45 వయస్సుగలవారు 16 లక్షల 94 వేల 518 మంది అని తమిళ రాష్ట్ర ప్రభుత్వం నివేదికను విడుదలచేసియున్నది.

## ప్రార్థన విన్నపములు

- ఉద్యోగ అవకాశము కొరకు వేచియుండేవారికి దేవుడు మంచి ఉద్యోగమును అనుగ్రహించుటకు ప్రార్థించండి.
- నిరుద్యోగముతో పరితపించే యవ్వనస్థులు తప్పుడు నిర్ణయములు తీసుకొనకుండునట్లు దేవుడు కాపాడు కొనునట్లు ప్రార్థించండి.
- చదువుకు తగిన ఉద్యోగములను ఇచ్చుటకు ప్రభుత్వము తగిన చర్యలను తీసుకొనునట్లు ప్రార్థించండి.
- నిరుద్యోగముతో బాధపడుచున్నటువంటి పట్టభద్రుల యొక్క క్షీణ దశ తొలగి, ఆశీర్వాదము కలుగునట్లు ప్రార్థించండి.





# రైలు ప్రయాణం

## భాగం – 4

కార్యాలయములోనుండిన ఆంద్ర యొక్క సెల్ ఫోన్ మ్రోగినది... అతడు తీసి చూచినప్పుడు విక్కీ... ముఖ్యమైన టీం మీటింగులో ఉండినందువలన ఆంద్ర ద్వారా విక్కీ యొక్క ఆహ్వానమును తీర్చలేక పోయాడు... వరుసగా 2,3 సార్లు పిలుస్తున్నాడు.

**మరుసటి రోజు ఉదయము, బీచ్ – తాంబరము వెళ్ళే రైలులో...**




**ఆంద్ర:** ఏమిట్రా విక్కీ, నిన్న అన్ని సార్లు కాల్ చేసియున్నావు ఏమి అయ్యింది.

**విక్కీ:** ఊరికె! ఎక్కడికైనా బయటికి వెళ్దాము అని చేశా, అవును ఫోను కూడా తీయలేని స్థాయికి ఏమి ముఖ్యమైన పని?

**ఆంద్ర:** అవును రా! ముఖ్యమైన మీటింగురా... ఇండియా మొత్తమునుండి కంపెనీ నిర్వాహకులు వచ్చారు... ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుచున్నటువంటి బారీ ఆర్థిక మాంద్యము కలిగినందువలన మా కంపెనీకూడా ప్రభావితం కాబడింది. దాని గురించి మాట్లాడుటకొరకే...

**విక్కీ:** హమ్.... ఎటువైపు చూసిన ఈ వార్తలే, ఇశ్రాయేలు-గాజా యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఈ మధ్యకాలంలో ఇశ్రాయేలు-ఈరాన్ యుద్ధం... ఇదంతా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, ఎగుమతి-దిగుమతులను భారీగా ప్రభావితం చేస్తున్నది ఆంద్ర...






**ఆంధ్ర:** ఇది కాకుండా ఇంకా అనేక దేశములు యుద్ధమునకు సిద్ధపడుచున్నది. మధ్య తూర్పు దేశములు, ఉత్తర తూర్పు దేశములు, ఉత్తర తూర్పు ఆసియా దేశములు అని 10 యుద్ధములు జరిగేదాని కొరకైన పరిస్థితులు ప్రస్తుతం ఉన్నది. చైనాకు-అమెరికాకు ప్రచ్ఛన్న యుద్ధం ఒకవైపు జరుగుచున్నది.

**విక్కీ:** దీనినంతా చూస్తున్నప్పుడు మూడవ ప్రపంచయుద్ధము ఖచ్చితంగా వస్తున్నట్లుగానే.... ఏమి జరుగబోవుచున్నదో? ఈ సారి అనేక దేశముల వద్ద ఆయుధములు ఉన్నవి అని వార్తలు వచ్చుచున్నవి.

**ఆంధ్ర:** అణు ఆయుధములు ఉపయోగించినట్లయితే ఎంత నష్టము వచ్చును, తలంచుకుంటేనే భయమేస్తుంది.

**విక్కీ:** ఒక యుద్ధము వచ్చినట్లయితే ప్రాణాలు పోతుంది. కరుగు కలుగుతుంది, ఆకలి చావులు కలుగుతంది, ఇదంతా ఎందుకు ఎవరు మాట్లాడనంటారు... ప్రపంచము నశించబోయే స్థితికి వచ్చేసింది.

**ఆంధ్ర:** నీకు ఒక నిజము చెప్తాను విక్కీ, BIBLEలో మత్తయి 24వ అధ్యాయములో, అంత్యకాలములో, ఏమి జరుగుతుంది అని 2000 సంవత్సరములకు ముందుగానే యేసు చెప్పేశారు.

**విక్కీ:** ఏమి చెప్తున్నావు?

**ఆంధ్ర:** అంత్యకాలములో మనుష్యుల మీద గల ప్రేమ తగ్గిపోవును అని, యుద్ధమును గురించి వాటి వార్తలగురించి వినెదరు అని చెప్పి, ఇవన్ని జరుగునని కలతచెందకుండా హెచ్చరికతో ఉండవలెను అని యేసు చెప్పియున్నారు.

**విక్కీ:** నీవు చెబుతున్నట్టుగానే జరుగుచున్నవి (లోతుగా ఆలోచిస్తూ)

**ఆంధ్ర:** యుద్ధములు జరుగుట, దానిని గురించిన వార్తలు ఈ కాలములో జరుగుట ఎదురుచూడనిది, కాని అదే సమయమునందు ప్రార్థన చేస్తూ మెలకువగా ఉండవలెను అని యేసు చెప్పియున్నారు. యేసు యొక్క రెండవ రాకడకైన ముఖ్యమైన సూచనలలో ఇది కూడ ఒకటి.

**విక్కీ:** నీవు చెప్పేదంతా కొంచెం నమ్మశక్యముగానే వుంది, నమ్మనశక్యముగానే వున్నది.... (అని మరల మాట్లాడుటకు ప్రారంభించాడు).

(ఆంధ్ర ఇంతవరకు యేసు అని చెబితేనే చెవ్వులు మూసుకునే వాడు, కాని ఇప్పుడు వినుటకు ప్రారంభించియున్నాడు... ప్రతిరోజు చేసే ప్రార్థన WORKOUT లాగే అనుకొని మనస్సులో అనుకొని దేవునికి కృతజ్ఞతలు తెలియజేశాడు.)




**ఆంధ్ర:** నువ్వే ప్రపంచములో జరిగే అన్నింటిని చూసి మాట్లాడు చూడు నీకే తెలుస్తుంది...

**విక్కీ:** సరే! సరే! రేపు శనివారము సాయంత్రము 4 గంటలకు TURF GROUNDకు మరచిపోకుండా వచ్చేసెయ్... మన ఫ్రెండ్స్ అందరు వస్తఆమని చెప్పియున్నారు... అని చెప్పినట్లుగానే రైలునుండి దిగి వెళ్లాడు...

**ఆంధ్ర:** సరే అని చేతిలో సైగచేసి ఆడిస్తూ వెళ్లాడు....

వీరిరువురి యొక్క సంభాషణ కొనసాగును...



# NISUIN BERIYTH
## (వివాహ నిబంధన)
### భాగం – 6

దేవుని యొక్క చిత్తము చొప్పున జీవిత భాగస్వామిని ఎన్నుకొనుటకు ఒక దేవుని బిడ్డ ప్రయత్నములు చేయునప్పుడు శత్రువు తీసుకొని వచ్చే ఆటంకములను గురించి గడచిన నెలనుండి ధ్యానించుచున్నాము. ఈ నెలలోను స్వంత కోరిక అనబడే శీర్షికతో ధ్యానించబోవుచున్నాము. ప్రతి ఒక్క మనిషికి తన యొక్క జీవితమును గురించి స్వంత కోరిక ఉంటుంది. దానికి తగినినట్లుగానే తమ చదువు, ఉద్యోగము, జీవిత విధానము వంటి విషయములను ఏర్పరచుకుంటారు. జీవిత భాగస్వామిని గురించి కొన్ని సొంత కోరికలు కలవు. కోరుకొనుటలో తప్పేమి లేదు. కాని కోరుకొన్నట్లుగా జరగనట్లయితే జీవించుటకే కుదరదు అని తలంచకూడదు.

ఒక కుమార్తెకు ఉపాధ్యాయ వృత్తి చేసే అబ్బాయితో వివాహము నిశ్చయించబడియున్నది. కాని కాని అకస్మాత్తుగా ఎక్కడినుంచో వచ్చిన ఒక ఐశ్వర్యవంతుని కుటుంబము ఈ కుమార్తెనె తమ కోడళుగా చేసుకొనుటకు కోరుచున్నట్లు చెప్పారు. పెండ్లికుమార్తె యొక్క తల్లిదండ్రులు పేద కుటుంబమయిన ఉపాధ్యాయ వృత్తి చేసే అల్లుడే చాలును, తెలిసిన కుటుంబము, తప్పకుండా ఆలయమునకు వచ్చే దేవుని భక్తి నిండిన కుటుంబము, కొద్దిగా సంపాదించినను ప్రశాంతముగా జీవించవచ్చును అని వివరించి చెప్పినను పెండ్లికుమార్తె వినలేదు.

ఐశ్వర్యవంతుని ఇంట్లోనే, మేలైన రకమైన కారు ఉన్నట్లుగాను, పెండ్లికుమారుడు తరచూ విదేశాలకు వెళ్లే ఉద్యోగములో ఉండినందువలన తను కూడ విదేశాలకు వెళ్లవచ్చును అని చిన్నవయస్సునుంచే తన యొక్క కోరిక అని చెప్పి ఉపాధ్యాయ పెండ్లికుమారుడిని నిరాకరించింది. కన్నవారు కూడ, ఏమి చేసేది తెలియకుండా, నీ ఇష్టము వచ్చినట్లుగానే చేసుకో అని చెప్పేశారు. వివాహము మిక్కిలి ఆటంబరముగా జరిగినది నిజమే. వివాహమయి కొద్ది రోజులు మేలైన రకమైన కారులో ప్రయాణించినది నిజమే. ఒక సారి విదేశానికి వెళ్లివచ్చినది కూడ నిజమే. కాని కొద్ది రోజులు అయిన తరువాత, తన భర్త యొక్క మధ్యపానపు అలవాటు, కోప స్వభావము ఈ అమ్మాయికి తెలిసినది. ఐశ్వర్యము ఉండినను, పని చేయుటకు పనివారు చాలామంది ఉండికూడ జీవితములో సంతోషములేదు, మనస్సులో సమాధానము లేదు. బదులుగా, 'ఎల్లప్పుడు త్రాగివేసి వచ్చి జగడమాడుతారో, కొడతారో' అని భయము నిండిన హృదయముతో రాత్రంతా నిద్రపోకుండా కన్నీటితో రోజులను వెళ్లబుచ్చే రోజులు ఉండినది. ఇది తనయొక్క స్వంత నిర్ణయముచేత తనకు లభించినది అని దానికి తరువాతనే, గ్రహించింది.

ఇంకొక కుటుంబములో ఒక పెండ్లి కుమారుడిని తనకు రాబోయే భార్య ఎక్కువగా చదివి ఉండవలెను, చేతినిండుగా సంపాదించవలెను అని కోరిక ఉండినది. అలా దొరికినట్లయితే తన కుటుంబము యొక్క బాధ్యతను ఆమె కూడ పంచుకొనును., తన యొక్క జీవితము సులభముగా ఉంటుంది అని, వచ్చే సంబంధాలనంతా నచ్చలేదు అని త్రోసిపుచ్చుతూ వచ్చాడు. కన్నవారు బంధువులు ఎన్నో సలహాలు ఇచ్చి, వినలేదు. చివరి ఈ పెండ్లికుమారుడు కోరుకొనినట్లుగానే చేతినిండుగా



సంపాదించే భార్య దొరికినది. కాని ఆమె సంపాదించే డబ్బులు ఆమె ఖర్చులకే సరిపోవడము లేదు. ఖరీదైన దుస్తులు, ఉపకరణాలు, కాలి గొలుసులు అని అమెజాన్ వ్యక్తులు ప్రతిరోజు ఇంటికి వస్తూనే ఉండేవారు. అంతేగాక "నేను నీవు సరిసమానముగానే సంపాదిస్తున్నాము" అని చెప్పి భర్తను పేరు పెట్టి పిలిచేది, భార్యయైనది భర్తకు చేయవలసిన బాధ్యతలను ఏదికూడ చేసినది లేదు. ఇలా ఒక వివాహ జీవితము తనకు అవసరమా అని మనస్సు నొచ్చుకొన్నాడు భర్త.

పెండ్లికుమార్తె/పెండ్లికుమారుడి యొక్క బాహ్యారూపం, ఉన్నత చదువు, ఉద్యోగము, ఆస్తి, అంతస్తు విదేశాల మోహము, సుఖభోగముల జీవితమునకు మైమరచి, బలవంతముగా వివాహ జీవితమును ఏర్పరచుకునేవారికి ఇటువంటి సంఘటనలు హెచ్చరికగా ఉంటుంది. వివాహమునకు వేచియుండే యవ్వన పిల్లలు ఆశ పడనేకూడ అని చెప్పడంలేదు. మీ యొక్క కోరికను దేవునికి తెలియజేయండి. అందులో చక్కనైన ఆశీర్వాదము ఉన్నది. దేవుని కొన్ని సందర్భములలో 'సరి' అని వెంటనే సమాధానమిచ్చును. కొన్ని సందర్భములలో ఇది మంచిది కాదు, వద్దు అని చెప్పినను దానిని అంగీకరించే మానసిక పక్వత ప్రతి ఒక్క దేవుని పిల్లలకు అవసరము.

పరిశుద్ధగ్రంథములోను దావీదు రాజు తాను ఇశ్రాయేలును ఏలబోవుటను సమూయేలు ప్రవక్త చేసిన అభిషేకముచేత ముందుగానే ఎరిగియున్నారు. తనను తరిమి తరిమి చంపవలెనని కోరిన సౌలు రాజు మాత్రమేకాదు, అతని యొక్క కుమారులు యుద్ధములో మరణించిన వార్త విన్న తరువాత, తన స్వంత దేశములో నివసించే కోరిక దావీదు ఉండినను, దానిని తన దేవుని తెలియజేసి, 'యూదా యొక్క పట్టణములు ఒకదానిలో వెళ్లి ఉండవచ్చునా? అని దేవుని వద్ద విచారించి, ప్రభువు 'పో' అని చెప్పిన తరువాత తాను తన పిల్లలను తీసుకొని వెళ్తాడు (2 సమూయేలు. 2:1). తరువాతనే సింహాసనమును అధిష్టించి 40 సంవత్సరముల కాలము చక్కగా పాలన సాగించాడు. కాని న్యాయాధిపతుల కాలములో, దేశములో కరువు కలిగిన నిమిత్తముగా యూదాలోగల ఎలిమలేకు అనబడే మనుష్యుడు దేవునివద్ద నివసించకుండా తన స్వంత నిర్ణయము చొప్పున మోయాబు దేశమునకు వెళ్లి సంచరించాడు. అందువలన మరల తన స్వంత దేశమునకు తిరుగలేదు (రూతు 1:1,2). పెద్ద విషయమో, చిన్న విషయమో దేవునికి తెలియజేసి, నిర్ణయము తీసుకొనుటలో గల ఆశీర్వాదమును గ్రహించగలుగుచున్నావా?

**ప్రియమైన పిల్లలారా! ఏ ఒక్క విషయమును చేసేదానికి ముందు, మీ యొక్క స్వంత కోరికను వదిలి, దేవుని చిత్తమునకు అప్పగించుకొనునప్పుడు, దేవుడు ఆశీర్వాదముగా జీవితమును ఏర్పరచి ఇచ్చును.**

రాబోవు నెల ఇంకొక NISUIN BERIYTH తో మిమ్మల్ని కలుసుకుంటాను.

యేసు విడిపించుచున్నాడు

JESUS REDEEMS MINISTRIES

ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

చిత్తూరులో
D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
Ph: 94877 34603.

హైదరాబాద్ లో
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020

తిరుపతి లో
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
Ph: 94889 38305

సికింద్రాబాదులో
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.

Timing: 9:00 A.M. to 7:00 P.M.

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
సహో. మోహన్ సి లాజరస్



# TECH - 6

# చరవాణిని నియంత్రించు!

**ప్రియమైన యవ్వనస్థులారా, యేసు క్రీస్తు యొక్క మధురమైన నామములో మీకు నా యొక్క ప్రియమైన శుభములు. గడచిన నెలలో Cloud Storage గురించి దాని ద్వారా పనిచేసే Google Docs, Google Sheets వంటి అప్లికేషన్స్ గురించి తెలుసుకున్నాము. ఈ సారి Cloud Storage ద్వారా వినియోగించదగిన Google Photos గురించి తెలుసుకుందాం.**

సాధారణముగా ఈ ప్రపంచములో ఏదీ కూడా శాశ్వతము కాదు అని చెప్పినకూడా జ్ఞాపకాలు మాత్రము నిరంతరము అని చెప్తారు. ప్రస్తుతకాలములో చాయాచిత్రములు మన జ్ఞాపకాలను మరల జ్ఞాపకమునకు తీసుకొని వచ్చే కారకాలలో ముఖ్యమైన పాత్రను పోషించుచున్నది. మొబైల్ ఫోన్ కనిపెట్టిన కాలములకు ముందు చాయాచిత్రములు అట్టలుగా మాత్రమే ఉండేవి; దానిని అల్బమ్ వేసుకొని మాత్రమే ఉండేవారు. చరవాణిలో చాయాచిత్రములు చిత్రీకరించే వసతులు కనిపెట్టిన తరువాత అందరు చరవాణిలో చాయాచిత్రము తీసుకొనుటకు ప్రారంభించారు. ఆ చరవాణి అకస్మాత్తుగా పాతది అయ్యేటప్పుడు అన్ని సమాచారములు చాయాచిత్రములు నశించిపోయే అవకాశములు ఏర్పడును. ముఖ్యమైన కొన్ని చాయాచిత్రములు నశించిపోయినట్లయితే ఎక్కువ బాధ కలుగుతుంది. ఇటువంటి పరిస్థితులకు సహకారముగానే Cloud Storage మనకు కలదు.

చాయాచిత్రములను Cloud storage ద్వారా సేకరించి ఉంచుకొనుటకు Drop Box, Microsoft one drive, icloud, Google Photos వంటి పలు విస్తరణ క్షేత్రములు కలదు. పెద్ద మొత్తములో అన్ని Cloud storage విస్తరణ క్షేత్రములు తగినంత ధనమును చెల్లించి వినియోగించుకొనుటకు ఉంటుంది. ఈ నెల మనము Google plhotos గురించి చూడగలము.

**గూగుల్ ఫోటోస్:** గూగుల్ సంస్థ యొక్క ఉచిత క్లౌడ్ చాయాచిత్రము అవుతుంది.

* 16 పిక్సల్ వరకు గల చాయాచిత్రమూలు, 1080mp వీడియోలకు వరము పొందిన సేకరణ కలదు. (ఎంత అవసరమో అంత store చేసుకొనవచ్చును).

* చాయాచిత్రములు అసలు దాంట్లో నమోదు చేసుకొనుటకు కోరుకొన్నట్లయితే, 15 జిబి వరకు ఉపయోగించుకొనవచ్చును.

* ఆండ్రాయిడ్, IOS వేదిక మొబైలులో ఉపయోగించుకొనవచ్చును. అంతర్జాల బ్రౌజరులోకూడా https://www.google.com/photos అనబడే విస్తరణక్షేత్రములో ఉపయోగించవచ్చును.

* Google photos అనబడే Machine Learning సాంకేతికము కలిగినందువలన, చాయాచిత్రములను సులభముగా ఒకటిచేయవచ్చును ఉదాహరణకు “కార్” అని టైపు చేసినట్లయితే మీరు ఇంతవరకు తీసిన కార్లయొక్క చాయాచిత్రములు మాత్రము ఇది విభజించి చూపించును. స్థలము యొక్క పేరును search చేసినట్లయితే ఆ స్థలములో మీరు తీసుకొనిన అన్ని చాయాచిత్రములు చూపించును.

* ముఖముల ఆధారముగా పేర్లను నమోదుచేసుకొనియుంచుకొనినట్లయితే, ఇంతవరకు మీరు upload చేసిన అన్ని చాయాచిత్రములలోనుండి ఎన్నుకోబడిన వ్యక్తిని Filter చేసి కనిపెట్టవచ్చును.

* తీసిన చాయాచిత్రములను సులభముగా పంచుకొనవచ్చును (download చేయకుండానే). ఈ విధముగా Google photos ద్వారా మనము మనయొక్క జ్ఞాపకములు సులభముగా నశించిపోకుండా, ఒకే స్థలములో ఆగిపోకుండా, ఎక్కడ ఏ స్థలములోను ఉపయోగించుకొనుటకు సహకరించును.

**ప్రియమైన యవ్వనస్థులారా! అనుగ్రహించిన జ్ఞానముతో మనుష్యుని ద్వారా ఇంత చక్కగా సాంకేతికతను రూపొందించి మనయొక్క విషయములను సేకరించి, మనస్సులో ఉంచుకొని, నశించిపోకుండా కాపాడుటకు అవుతుందంటే, మనల్ని సృజించిన దేవుడు మనల్ని తమయొక్క జ్ఞాపకములో ఉంచుకొని కాపాడి పరామర్శించుటకు ఎంత నిశ్చయము. దేవుడు చూపించునది, “ఇదిగో, నేను మిమ్ములను అరచేతుల మీద చెక్కియున్నాను; నీ ప్రాకారములు నిత్యము నా యెదుట వున్నది.” సర్వోనతుడైన దేవునియొక్క చేతులలో మీరు సృజించబడి, ఎల్లప్పుడు ఆయన జ్ఞప్తిలో ఉన్నారు. ఎవరును మిమ్మల్ని ఆయన వద్దనుండి వేరుచేయుటకో, ఆయన జ్ఞప్తిలోనుండి మిమ్మల్ని నశించుటకో వీలుపడదు!**




**మరల ఇంకో నెల ఇంకొక tech update తో మిమ్మల్ని కలుసుకుంటాను. Bye!**